ప్రారంభానికి సిద్ధమైన అంబర్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి

- నాలుగేండ్ల ట్రాఫిక్ కష్టాలకు త్వరలో చెక్
- బీఆర్ఎస్ పాలనలో పనులు ప్రారంభం

అంబర్‌పేటలో నిర్మాణం పూర్తయిన ఫ్లైఓవర్ బ్రిడ్జి

అంబర్‌పేట, జనవరి 19 : నగరంలో మరో ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభానికి సిద్ధమైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంబర్‌పేటలో మొదలుపెట్టిన ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు ఇటీవలే పూర్తయ్యాయి. త్వరలోనే ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే నాలుగేండ్ల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడనుంది. అయితే ఎప్పుడు ప్రారంభించాలనే విషయాన్ని మాత్రం అధికారులు ఇంకా తేదీ నిర్ణయించలేదు.

బీఆర్ఎస్ పాలనలోనే శంకుస్థాపన

కాగా 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంబర్‌పేటలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. అయితే పనులు మాత్రం 2021లో ప్రారంభమయ్యాయి. నాలుగేండ్లపాటు పనులు కొనసాగాయి. రూ.445 కోట్ల వ్యయంతో ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జిని 1.65 కిలోమీటర్ల పొడవున నాలుగు లేన్లలో నిర్మించారు. గోల్నాక నుంచి ఛేనంబర్ చౌరస్తా మీదుగా ముక్రం హోటల్ వరకు ఫ్లైఓవర్ నిర్మించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో కోర్ సిటీలో నేషనల్ హైవే అథారిటీ వారు నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఇదే కావడం విశేషం. అయితే ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూసేకరణకు అవసరమైన రూ.140 కోట్లను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమకూర్చింది. ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభమైతే వాహనదారులకు నాలుగు సంవత్సరాల ట్రాఫిక్ కష్టాలు తొలగిపోనున్నాయి.

25న దేశభక్తి గీతాలు

రవీంద్రభారతి, జనవరి 19 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దేశభక్తి గీతాలు, పాటలు, కవితలు, నాట్య సంబురాలు నిర్వహిస్తున్నట్లు సర్వేజనా సుఖినో భవంతు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈఎస్ ఎస్ నారాయణ మాస్టర్ తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దేశభక్తిగీతాలు, కూచిపూడి, భరతనాట్యం, పేరిణి నృత్యం, మిమిక్రీ, మ్యూజిక్, కరాటే, కుంగ్‌ఫూ, మ్యూజికల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆసక్తి గల వారు ఈనెల 20 లోగా తమ పేర్లను 9652347207 నంబర్‌కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

అబిడ్స్, జనవరి 19 : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సందర్శకుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మైదానంలోని పెండాల్‌లో కే. రాధిక బృందం కూచిపూడి నృత్యం చేసి సందర్శకులను అలరించారు. ఎగ్జిబిషన్ సొసైటీ కల్చరల్ కన్వీనర్ ముఖ్తార్ హైదర్ పాల్గొని వారిని ప్రత్యేకంగా అభినందించారు.

కాచిగూడలో డ్రంక్ అండ్ డ్రైవ్

కాచిగూడ,జనవరి 19: మందుబాబులపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి బర్కత్‌పుర ఏరియాలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పదిమంది ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వాహనదారులు తాగుడుకు బానిసై విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని, కుటుంబసభ్యులను దృష్టిలోపెట్టుకొని వాహనాలను నడపాలని అన్నారు.

అహ్మద్‌నగర్‌లో నాంపల్లి ఎమ్మెల్యే పర్యటన

మెహిదీపట్నం జనవరి 19 : ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గం అహ్మద్‌నగర్ డివిజన్ ఫస్ట్‌లాన్సర్‌లో ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏఎస్సై అనిల్‌గౌడ్, సిబ్బంది

కాచిగూడ, జనవరి 19: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని కాచిగూడ ట్రాఫిక్ ఏఎస్సై అనిల్‌గౌడ్ అన్నారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం నింబోలిఅడ్డాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ వాడకం, ఓవర్‌టేక్, రాంగ్‌రూట్‌లో వెళ్లడం వల్ల జరిగే అనర్థాలను వాహనదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ.. ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలన్నారు. యువత ఓవర్ స్పీడ్‌లో వెళ్లడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

గురువులను అలరించిన 'నర్తన' అభినయం

ప్రముఖ నృత్యగురువులు కళాకృష్ణను సత్కరిస్తున్న యువ నర్తకి నర్తన తదితరులు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 19 : పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం 'నవ జనార్ధన పారిజాత శీర్షిక'న ప్రముఖ నృత్య గురువులు సంధ్యాపవన్ కమార్తె, యువ కళాకారిణి నర్తన చక్కని అభినయంతో ఆహూతుల ప్రశంసలందుకుంది. వాగ్దేవి ఆర్ట్స్ అకాడమీ, స్వరనర్తన సంస్థ సంయుక్తాధ్వర్యంలో ఆంధ్రనాట్య సంప్రదాయంలో సత్యభామ శ్రీకృష్ణుల మధ్య జరిగే భామాకలాపం ప్రణయగాథ ఆధారంగా తన నాట్యంతో అలరించింది. కేంద్రసంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహీత డాక్టర్ కళాకృష్ణ, పద్మశ్రీ ఉమామహేశ్వరి, భాజాపా మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, నటులు మధుసూదన్ తదితరులు నర్తనను అభినందించారు.

నుమాయిష్‌లో నిరంతర విద్యుత్ సరఫరా

సుఖేశ్‌రెడ్డి, ఎగ్జిబిషన్ ఎలక్ట్రిసిటీ కన్వీనర్

అబిడ్స్, జనవరి 19 : నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కొనసాగుతున్న నుమాయిష్‌కు విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎగ్జిబిషన్ సొసైటీ ఎలక్ట్రిసిటీసబ్ కమిటీ కన్వీనర్ ఆర్ సుఖేశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నుమాయిష్‌లో ఆయన మాట్లాడుతూ.. రెండు విద్యుత్ సబ్‌స్టేషన్ల నుంచి టీజీఎస్‌పీడీసీఎల్ తమకు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నదన్నారు. తద్వారా ఎగ్జిబిషన్ గ్రౌండ్ నలుమూలలా విద్యుత్ సరఫరా చేస్తున్నామని వివరించారు. స్టాల్ హోల్డర్లకు సాయంత్రం 6 నుంచి రాత్రి పదిన్నర గంటల వరకు, శని, ఆదివారాల్లో సాయంత్రం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఆరు జనరేటర్లను సైతం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్



మాజీ మంత్రి కేటీఆర్‌తో బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, నాయకులు, చిత్రంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

అంబర్‌పేట, జనవరి 19 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి ఆదివారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్‌ను సైతం కలిశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బి.వెంకటరెడ్డి, శ్రీనివాస్, గోవిందు అర్జున్, ఆర్బీఐ రమేశ్, వెంకటరమణరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

అబిడ్స్, జనవరి 18: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బద్దం సతీశ్ గౌడ్, మేఘ, గ్రేటర్ హైదరాబాద్ డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్ ఎస్ ధన్‌రాజ్, నాయకులు అశోక్, అశోక్‌జైన్, ప్రభ పాల్గొన్నారు.

మాజీ మంత్రి తలసానిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన బీఆర్ఎస్ గోషామహల్ నాయకులు

అబిడ్స్, జనవరి 19 : మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆదివారం బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ఇన్‌చార్జి లేక పార్టీ కార్యకలాపాలు చురుకుగా జరగడం లేదని వివరించారు. అదేవిధంగా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కరించడానికి ఇన్‌చార్జిని వెంటనే నియమించాలని కోరారు. తలసానిని కలిసిన వారిలో బీఆర్ఎస్ బేగంబజార్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కోళ్ల ప్రదీప్‌రాజ్, డి శేఖర్, సురేశ్, రాజు, శివ, వి శ్రీనివాస్, సందీప్, కేపీ శేఖర్, వెంకటేశ్, ప్రసాద్, నరసింహ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

నీటి సమస్యను తెలుసుకుంటున్న కాచిగూడ కార్పొరేటర్ ఉమ, జలమండలి డీజీఎం, తదితరులు

కాచిగూడ, జనవరి 19: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమ అన్నారు. డివిజన్‌లోని చెప్పల్‌బజార్, నింబోలిఅడ్డా, కుద్బిగూడ, ఎంఏ నగర్, ఇందిరానగర్, తదితర ప్రాంతాల్లో ఆదివారం కార్పొరేటర్ పర్యటించి నీటి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో నీటి సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, కనీస సదుపాయాలను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, జలమండలి డీజీఎం కృష్ణ, సుభాశ్ పటేల్, బల్వీర్, సంతోశ్, భీమ్‌రాజ్, రవియాదవ్, నాగు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన 'యువ భువన విజయం' రూపకం

కళాకారులను సత్కరించిన వక్తలు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 19: శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం, చిమ్మపూడి ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం జరిగిన యువ భువన విజయం సాహిత్య, సంగీత రూపకం అలరించింది. శ్రీకృష్ణదేవరాయల కాలంలో విశిష్టమైన భువన విజయం రూపకాన్ని నేటితరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని శాసనమండలి సభ్యులు సురభివాణీదేవి, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి భాషా నిలయం కార్యవర్గాన్ని ప్రశంసించారు. భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి. ఉదయవర్లు, తెలుగు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య వెద్దండ నిత్యానందరావు, సాహితీవేత్తలు డాక్టర్ ఓలేటి పార్వతీశం, డాక్టర్ మరుమాముల దత్తాత్రేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభమేళాకు మహేశ్‌నగర్ కాలనీ ప్రతినిధులు

అబిడ్స్, జనవరి 18 : ప్రయాగరాజ్‌లోని మహా కుంభమేళాకు గుడిమల్కాపూర్ మహేశ్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం తరలివెళ్లారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్నం సుబ్బారావు, ప్రతినిధులు రాకేశ్, గొరిగె శ్రీనివాస్, రఘు, నరేశ్, ప్రమోద్, ప్రశాంత్, దేవేందర్, శ్రీనివాస్, కామేశ్వర్, కిశోర్‌గుప్తా కుంభమేళాకు బయల్దేరారు.

శ్రీ నీలకంఠి సంఘం నూతన కార్యవర్గం

కాచిగూడ,జనవరి 19: శ్రీ నీలకంఠి సంఘం హైదరాబాద్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నింబోలిఅడ్డాలోని భవాసార క్ష త్రియ భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీరబత్తిని శంకర్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్,కోశాధికారిగా నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారత నీలకంఠ సంఘం ప్రధాన కార్యదర్శి శంకర్ నూతన కార్యవర్గంచేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీ నీలకంఠి సంఘం హైదరాబాద్ 28వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. హరికిషన్, శేషంకమాళి, శ్రీధర్,కృష్ణ నేతృత్వంలో ఎన్నికలు నిర్వహించారు. శ్రీ నీలకంఠి సంఘం అభివృద్ధికి బాధ్యతగా పాటుపడుతామని నూతన సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.

వృద్ధుడు అదృశ్యం

గజానంద్ చౌదరి

అబిడ్స్, జనవరి 19 : మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఎస్ఐ అస్లం కథనం ప్రకారం.. మంగళ్‌హాట్ ప్రకాశ్ థియేటర్ వెనుక ప్రాంతంలో నివాసముండే గజానంద్‌చౌదరి ఈనెల 15న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు మంగళ్‌హాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ అస్లం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గజానంద్ చౌదరీ ఆచూకీ తెలిసిన వారు మంగళ్‌హాట్ పీఎస్‌లో సమాచారం అందించాలని కోరారు.

ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ,జనవరి 19: అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ పోస్టాఫీస్ ఫుట్‌పాత్‌పై ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి(40) మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడు ఆకుపచ్చ చొక్కా, బూడిద రంగు ప్యాంట్ ధరించి 5.4 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం జనవరి 19 : మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు..మిలటరీ హాస్పిటల్, ఇందిరానగర్, ఫ్లోర్‌మిల్,లంగర్‌హౌస్ క్రాస్ రోడ్,పెన్షన్‌పురా, గొల్లబస్తీ, బాగ్దాద్ కాలనీ, అహ్మద్‌కాలనీ, కంపెనీ బాగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రేతిగల్లీ, గోల్కొండ ఏరియా హాస్పిటల్, బాలాహిస్సార్, బడాబజార్, నయాఖిల్లా, ఝూన్సీబజార్, తకత్ బౌలి, రాఘవమ్మ కంచె, హీరాఖానా, ప్రాంతాల్లో కరెంటు ఉండదన్నారు.

ఘనంగా యోగి వేమన జయంతి

మాట్లాడుతున్న డాక్టర్ బి.జయరాములు

అంబర్‌పేట, జనవరి 19 : యోగి వేమన జయంతిని ఆదివారం శ్రీధర్ ప్లాజాలో తెలుగుభాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వసాహితీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బి.జయరాములు ముఖ్య అతిథిగా హాజరై వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జయరాములు మాట్లాడుతూ వేమన 17వ శతాబ్దంలో పద్యాలతో సామాజిక విప్లవానికి నాంది పలికారని కొనియాడారు. వేమన పద్యం తెలియన తెలుగు వారు ఉండరని, తెలుగు వాళ్లలో కూలి పని చేసేవారు, నిరక్షరాస్యులు కూడా వేమన పద్యం చెప్పగలుగుతారన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ..నేటి విద్యార్థులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా వేమన పద్యాలు చదివించాలని, సిలబస్‌తో సంబంధం లేకుండా వేమన పద్యాలు చదివిన పిల్లల్లో సామాజిక స్పృహ ఉటుందన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడుపి.బడేసాబ్ సభ సమన్వయం చేయగా, కార్యక్రమంలో తిరుమలరావు, వి.రామ్మూర్తి, డి.వినేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల్ స్థలం అగ్రిమెంట్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

నరేంద్ర భవన్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న గురుకుల్ పరిరక్షణ సమితి ఆర్య సమాజ్ ప్రతినిధులు

సుల్తాన్‌బజార్,జనవరి 19 : బేగంపేట్ కుందన్‌బాగ్‌లోని వైధికాశ్రమం కన్యా గురుకుల్ స్థలాన్ని బిల్డర్లకు చేసిన అగ్రిమెంట్‌ను తక్షణమే ఉప సంహరించుకోవాలని ఆర్య సమాజ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆదివారం రాజమోహల్లాలోని నరేంద్ర భవన్ వద్ద వైధికాశ్రమం కన్యా గురుకుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆర్య సమాజ్ ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ ముని, డాక్టర్ ధర్మతేజ,క్రిష్ణారెడ్డి,ధర్మపాల్ మాట్లాడుతూ.. ఆర్యప్రతినిధి సభ అధ్యక్షుడు విఠల్‌రావ్ వైధికాశ్రమంలోని నాలుగున్నర ఎకరాల స్థలాన్ని బిల్డర్‌లకు డెవలప్‌మెంట్ కోసం అగ్రిమెంట్ చేసుకున్నారని అన్నారు. దాతలు ఇచ్చిన స్థలం ఆర్య ప్రతినిధి సభకు ఎలాంటి సంబంధం లేకపోయినా చట్ట వ్యతిరేకంగా బిల్డర్లకు అగ్రిమెంట్ చేయడాన్ని నిరసిస్తూ తక్షణమే ఆ అగ్రిమెంట్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలవనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ ప్రతినిధులు జగన్‌మోహన్, నరేంద్ర ఆర్య, అరవింద్, నర్సింగ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీల్లో సమస్యలు పరిష్కరిస్తా..

మెహిదీపట్నం జనవరి 19 : అధికారులు సమన్వయంతో పనిచేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ సూచించారు. ఆదివారం లంగర్ హౌస్‌లో ఎమ్మెల్యే ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జమాసిద్ధిఖీతో కలిసి పలు బస్తీల్లో పర్యటించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

శిల్పారామంలో వేడుకగా నృత్యప్రదర్శన

తెలుగు యూనివర్సిటీ, జనవరి 19: కనకదుర్గ నృత్యవిభావరి డైరక్టర్, ప్రముఖ నృత్య గురువు నిర్మలా ప్రభాకర్ శిష్యబృందం ఆదివారం శిల్పారామం వేదికపై భరతనాట్యంలో పలు అంశాలను నర్తించి ఆకట్టుకున్నారు. సంహిత, సహస్ర, సారిక్షం జయని, పూర్వి, కృత్తిక, రితిక, తేజస్వీ, హర్షి, అద్యా, పూర్విక, కనిష్క, ఆద్విరెడ్డి, కౌశిక దీక్షా, దిత్య, నక్షత్ర,సాన్విక, నిఖిత తమ నాట్యంతో ఆహూతుల కరతాళధ్వనులు అందుకున్నారు.

ఎంఐఎం ఎమ్మెల్యేలను కలిసిన నాయకులు

కేంద్ర మంత్రి అమిత్‌షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ నేషనల్ అంబేద్కర్ సేన, జైభీం సేనల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రావాలంటూ యాకత్‌పురా, మలక్‌పేట్ ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్ మెరాజ్, అహ్మద్ బలాలను ఆదివారం ఎంఐఎం నాయకులు అనిల్ చంద్ర నేతృత్వంలో ఆహ్వానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మన్నె శ్రీధర్ రావు, బల్వంత్, అనిల్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం జనవరి 19

మహిళలు,బాలికలకు ఉచిత కరాటే శిక్షణ

కాచిగూడ,జనవరి 19: మహిళలు, బాలికలు కరాటే నేర్చుకోవడానికి ముందుకు రావాలని కరాటే మాస్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 31 వరకు మహిళలు,బాలికలకు ఉచిత కరాటే శిక్షణ ఇవ్వన్నుట్లు ఆయన పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ కోసం మహిళలు, యువతులు కరాటేను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9494112424 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

కరాటే మాస్టర్‌కు వెండి పతకాలు

మెహిదీపట్నం జనవరి 19 : జపాన్ కరాటే అసోసియేషన్ జాతీయ టోర్నమెంట్‌లో వెటరన్ విభాగంలో లంగర్‌హౌస్‌కు చెందిన కరాటేమాస్టర్ సుధాకర్ కటార్, కుమితి స్టైల్స్‌లో వెండి పతకాలు సాధించాడు. గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పోటీల్లో జ్వరాన్ని లెక్క చేయకుండా పోరాడి గెలిచిన సుధాకర్‌ను గ్రాండ్ మాస్టర్ దయానంద్ అభినందించారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న హిందూ ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్, సభ్యులు

కాచిగూడ,జనవరి 19: మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందని హిందూ శ్మశానవాటిక ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ అన్నారు. హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో ఉచిత కుట్టు,మగ్గం శిక్షణ శిబిరంలో పొంది ప్రతిభ చూపిన మహిళలకు ఆదివారం హర్రస్‌పెంట శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆయన సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. మహిళల ఉపాధి కోసం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో గత కొన్నేండ్లుగా ఉచితంగా కుట్టు, మగ్గం శిక్షణ, పలు ఉపాధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కుశాల్, రాజ్‌కుమార్‌విగ్, సాయిగిరిధర్, సి.నందకిషోర్ యాదవ్, విజయ్‌కుమార్, భీమాగౌని కృష్ణాగౌడ్, రతన్ విద్యాసాగర్, డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు, దల్వీర్‌సింగ్, సత్యనారాయణ, నర్సింహులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No. 294 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
K.Krishna S/o.K.Rajeshwar Rao and others ...OPPONENTS
NOTICE
3. Karanlal Molthumkar, S/o Narayanji Molthumkar, Aged: 53 years, Occ: Business, R/o. H.No. 10-3-684, Flat No.G-2, Vijayashonthi Aprt, Vijaya nagar Colony, Hydrabad Town & Dist. P.H.93921297229 ...Opponent
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Maha bubnagar On 25-01-2025 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
M